నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

భద్రాద్రి కొత్తగూడెం

బుధవారం 22 నవంబర్ 2023 | BHADRADRI | పేజీలు : 12
WEDNESDAY, NOVEMBER 22, 2023 | KOTHAGUDEM | PAGES




మధిర ప్రజా ఆశీర్వాద సభకు హాజరైన జనం

# కాంగ్రెస్ దిక్కుమాలిన పాలన
# మన కొద్దు




- ఇందిరమ్మ రాజ్యమంటే కరువు కాటకాలు, ఆకలి చావులే కదా..
- వాళ్లు రూ.కోట్లతో ఓట్లు కొంటరంట..
  మీరు కోట్లాది ఓట్లు కారు గుర్తుకేయండి..
- 'సీతారామ'పై 'తుమ్మల' మాటలు విడ్డూరం..
  ఆయన అప్పడెందుకు ప్రాజెక్టు కట్టలేదు?
- ఇంకొకాయన అసెంబ్లీ గేటు తాకనివ్వడంట..
  తాకనిచ్చేది మీరని ఆయనకు తెల్వదనుకుంట..
- రాములునాయక్ చాలా మంచి మనిషి..
  ప్రభుత్వంలో మంచి హోదా కల్పిస్తాం..
- రైతుబంధు పథకం నిలబడాలంటే ఇక్కడ
  బానోత్ మదన్‌లాల్‌ను గెలిపించాలి..
- వైరా ప్రజా ఆశీర్వాద సభలో సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్



12వ పేజీలో

'ఎన్నికలు వస్తూపోతూ ఉంటాయి. కానీ.. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులను, వారి వెనుక ఉన్న పార్టీలను చూడాలి. అలాంటప్పుడు ప్రజలకు మేలు చేసే పార్టీని ఎంచుకోవాలి. ఆ పార్టీ అభ్యర్థికి ఓటు వేయాలి. కాంగ్రెస్ నేతలు చెబుతున్న ఇందిరమ్మ రాజ్యమంటే కరువు కాటకాలు, ఆకలి చావులే. అలాంటి దిక్కుమాలిన పాలన మనకు అవసరం లేదు. 50 ఏళ్ల పాలనలో కాంగ్రెస్ చేసిందేమీ లేదు' అని ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. వైరాలో మంగళవారం జరిగిన ప్రజా ఆశీర్వాద సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. బీఆర్ఎస్ వైరా అభ్యర్థి బానోత్ మదనలాల్ అధ్యక్షతన జరిగిన సభలో సీఎం ప్రసంగించారు. బీఆర్ఎస్ అభ్యర్థి మదన్‌లాల్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

– భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 21
(నమస్తే తెలంగాణ)

# బీఆర్ఎస్ గెలిస్తేనే
# సాగు జలాలు.. సంక్షేమ పథకాలు

ఎమ్మెల్యే 'భట్టి'తో ప్రజలకు పైసా ప్రయోజనం లేదు..

ఆయనకు చుట్టపు చూపు కోసమే నియోజకవర్గం

ఇందిరమ్మ రాజ్యం వస్తే ఎమర్జెన్సీ పరిస్థితులే..

గెలిచిన తర్వాత మిగిలిన మండలాలకూ దళితబంధు

మధిర ప్రజా ఆశీర్వాద సభలో బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్

## 'లింగాల' గెలుపు.. అభివృద్ధికి మలుపు






వైరాలో ప్రజా ఆశీర్వాద సభకు హాజరైన అశేష జనవాహిని

'కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి, సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్కతో ప్రజలకు పైసా ప్రయోజనం ఉండదు. భట్టి చుట్టపు చూపుగా వచ్చి నియోజకవర్గాన్ని చూస్తారు. ఆయన ముఖ్యమంత్రి అవుతానని చెబుతూ ప్రజలను మభ్యపెట్టే పనిలో ఉన్నారు. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం తెస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రచారం చేస్తున్నది. ఆ పార్టీది మోసాల చరిత్ర. బీఆర్ఎస్ గెలిస్తేనే మధిరకు సాగు జలాలు వస్తాయి. దళితబంధు వంటి సంక్షేమ పథకాలు అమలవుతాయి' అని ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. మధిర పట్టణ శివారులో బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజు అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో ఆయన ప్రసంగించారు.

– ఖమ్మం, నవంబర్ 21
(నమస్తే తెలంగాణ ప్రతినిధి)

12వ పేజీలో

# భూమాత వస్తే భూ బకాసురులు వస్తరు!

2,3వ పేజీల్లో

- ధరణితోనే భూముల భద్రత.. భూ యజమానులకు భరోసా
- మూడు గంటల కరెంట్‌తో ఒక్క మడి కూడా తడవదు
- 10 హెచ్‌పీ మోటర్లు వద్దు.. కరెంట్ కోతలు వద్దు..
- కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే బతుకు అంధకారమే..
- బీఆర్ఎస్ పక్షాన నిలుస్తామంటూ తేల్చి చెప్తున్న రైతాంగం

# జనహోరు..

సీఎం ప్రజా ఆశీర్వాద బహిరంగ సభలు విజయవంతం

అభివృద్ధి బాధ్యత తనదేనంటూ ప్రజలకు సీఎం కేసీఆర్ భరోసా

12వ పేజీలో